జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

శుక్రవారం | 27-2-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 604 పేజీలు: 4 వెల : రూ.7


## ఈ-కోలితోనే..

# డయేరియా!

* 11 నీటి నమూనాల్లో బ్యాక్టీరియా గుర్తింపు
* ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్
* కలెక్టర్‌తో కలిసి డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
* తాగునీటి పైపులైన్లను క్షేత్రస్థాయిలో తనిఖీ
* బాధితులకు వైద్యసాయంపై ఆరా






















**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27 (వార్త):** నగరంలో సేకరించిన తాగునీటి నమూనాల్లో ప్రమాదకరమైన 'ఈ-కోలి' బ్యాక్టీరియా ఉన్నట్లు నిర్ధారణ అయిందని, ఇదే అతిసార వ్యాప్తికి ప్రధాన కారణమని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లతో కలిసి ఆయన నగరంలోని అతిసార ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. సిమ్మన్న ఆసుపత్రి, బోడెమ్మ కోవెల, ఎచ్చెర్ల వీధి పరిసరాల్లో పారిశుధ్య పనులు, తాగునీటి పైపులైన్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఎచ్చెర్ల వీధిలో చికిత్స పొందుతున్న ఒక కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడి, వైద్య సాయం అందిన తీరును ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఇప్పటివరకు 158 డయేరియా కేసులు నమోదు కాగా, 111 మంది చికిత్స పొందుతున్నారని, 47 మంది డిస్చార్జ్ అయ్యారని తెలిపారు. సేకరించిన నీటి నమూనాల్లో 11 చోట్ల 'ఈ-కోలి' బ్యాక్టీరియా ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రజలు డ్రైనేజీ కాలువల మీదుగా అక్రమంగా తాగునీటి కనెక్షన్లు తీసుకోవడం, వాటికి మోటార్లు బిగించి నీటిని లాగడం వల్ల భూగర్భంలోని మురుగునీరు మంచినీటిలో కలుస్తోందన్నారు. అలాగే రోడ్లపై పశువులను వదలడం వల్ల కలిగే వ్యర్థాలు కూడా నీటి కాలుష్యానికి కారణమవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామని వివరించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో కమిషనర్ పాల్గొన్నారు. కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత పది రోజులుగా క్షేత్రస్థాయిలో అంబులెన్స్‌లు, సర్వేలెన్స్ టీమ్‌లు అందిస్తున్న సేవలను వివరించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అయితే, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నీటిని కాచి చల్లార్చిన తర్వాతే తాగాలని, తాత్కాలికంగా అక్రమ కనెక్షన్లు, మోటార్ల వాడకాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్షలో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలు సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, డిఎంహెచ్ఓ అనిత, పలువురు మున్సిపల్ అధికారులు హాజరయ్యారు.

## అదుపులోనే అతిసారం: కలెక్టర్

నగరంలో అతిసారం పరిస్థితి ప్రస్తుతం పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ఎటువంటి రిస్క్ తీసుకోకుండా, ముందు జాగ్రత్తగా ఆసుపత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 162 కేసులు నమోదు కాగా, 47 మంది కోలుకుని డిస్చార్జ్ అయ్యారని, ప్రస్తుతం 112 మంది వివిధ ఆసుపత్రుల్లో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని వెల్లడించారు. ఈ నెల 26వ తేదీన 31కేసులు గుర్తించగా, శుక్రవారం నాటికి 17 కేసులు నమోదయ్యాయి వీటిలో 9 డయేరియా ప్రభావిత ప్రాంతం నుండి కాగా 8 వేరు వేరు వీధులనుడి కలుషిత ఆహారము తీసుకున్న కారణంగా జరిగాయన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు నిరంతరం అందుబాటులో ఉన్నాయని, ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగుతూ యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## మున్సిపల్ స్కూల్‌లో పేరెంట్-టీచర్ మీటింగ్



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27(వార్త):** పంజా స్ట్రీట్ మోడల్ పాఠశాలలో శుక్రవారం పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థుల విద్యా పురోగతి, ప్రవర్తన, ఇటీవల జరిగిన ఎఫ్ ఏ 4 పరీక్షల ఫలితాల గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. జనవరిలో సన్యాసి పుట్టుగలో కంచిలి మండలం పద్మతుల గ్రామంలో నిర్వహించిన భగవద్గీత పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మెమంటోస్ అందజేశారు. గైడ్ చేసిన నాగ మణిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర రావు, ఉపాధ్యాయులు ఆదినారాయణ, రాణి, దుర్గమ్మ, శైలజ, సౌజన్య, సుశీల, నాగమణి, కో అప్టెడ్ సభ్యులు కాళ్ల శ్రీనివాసరావు చైర్మన్ దొరబాబు, వైస్ చైర్మన్ వరలక్ష్మి, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్‌లో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27(వార్త):** శాంతినికేతన్ స్కూల్లో చంద్రశేఖర్ అజాద్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి ఆజాద్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అత్యంత సాహసోపేతమైన విప్లవ వీరుడు. దేశం గర్వించదగ్గ చంద్రశేఖర్ ఆజాద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కే.సి.పూరి ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, రవి, శాంతి, జయలక్ష్మి, పార్వతి, స్నేహ,యశోద, సరోజినీ, ప్రియదర్శిని, శిరీష, ఎస్.పి.యల్స్ జిహారిక, యువ శ్రీ ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియ, సెక్రటరీ డి. హర్షవర్ రెడ్డి పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల సమస్యలు పరిష్కరించండి



**మందస, ఫిబ్రవరి 27(వార్త):** మందస మండలంలోని గిరిజన గ్రామాల సమస్యలను పరిష్కరించాలని గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు కోరారు. ఈ మేరకు వారు సీతంపేట ఐటీడీఏ అధికారులను కలసి, వినతిపత్రాలను అందజేశారు. వివిధ గిరిజన గ్రామాలకు సంబంధించి త్రీఫేజ్ కరెంట్ లైన్లు కనెక్టివిటీ ఇవ్వాలన్నారు. రహదారులను బాగు చేయాలని, ఎప్పటి నుంచో వేధిస్తున్న సమస్యలను పరిష్కరిచాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సవర రాజు, ఉపసర్పంచ్ ప్రతినిధి సవర ధర్మారావు, మాజీ ఎంపీటీసీ సవర చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## యువత యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి




**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27(వార్త):** ఈదుపురం గ్రామంలో యువ మండల వికాస్ అభియాన్ సమావేశం నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో "మేర యువ భారత్ - యువ మండల వికాస్ అభియాన్ 2025-2026" కార్యక్రమం నిర్వహించారు. కొత్త యువ క్లబ్‌ల ఏర్పాటు అఫిలియేషన్ ,డోర్మెంట్ (నిష్క్రియ) యువ క్లబ్‌లను మళ్లీ యాక్టివ్ చేయడం, సభ్యత్వ విస్తరణ ,యువ క్లబ్‌లను సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో ఆన్‌బోర్డ్ చేయడం,జిల్లా స్థాయి యువ క్లబ్ డిజిటల్ డేటాబేస్ తయారీ, మై భారత్ పోర్టల్‌లో యువ సభ్యుల రిజిస్ట్రేషన్,19 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత ఈ రిజిస్ట్రేషన్ చేయాలని నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధులు సూచించారు. ప్రతి సొసైటీ సేవకులు, యువత ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో హంగీర్ బెహరా యువతకు మార్గదర్శకత్వం ఇస్తూ కార్యక్రమ ముఖ్యతను వివరించారు.

## ఇంటర్ పరీక్షలను పరిశీలించిన సీఐ

**- కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు**



**జలుమూరు, ఫిబ్రవరి 27(వార్త):** ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లను సీఐ ఎం. శ్రీనివాసరావు పరిశీలించారు. శుక్రవారం జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని చెప్పారు. నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేయడం తప్పదని హెచ్చరించారు. పరీక్షల నిర్వహణలో అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సీఐ సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు.

# ముకుందాపురంలోనే రేషన్ సరుకులు

**-లబ్ధిదారులకు అందజేత**

**-ఎమ్మెల్యే ఆదేశాలతో సమస్య పరిష్కారం**

**-గిరిజన నాయకురాలు ధరణి**



**మెళియాపుట్టి, ఫిబ్రవరి 27(వార్త):** ముకుందపురం గ్రామస్తులకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాలతో స్థానికంగా ఉన్న రంగం వీధిలో రేషన్ సరుకులను అందించే ప్రక్రియ చర్యలు చేపట్టారు దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే ముకుందపురం గ్రామస్తులు రేషన్ సరుకులు కొరకు మండలంలో గల సుందరాడ గ్రామానికి వెళ్లి సరుకులు తెచ్చుకునే పరిస్థితి గడిచిన కొంతకాలంగా జరుగుతుంది. ఇదే విషయమై ఇటీవల కాలంలో స్థానిక ఎమ్మెల్యే పాతపట్నంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో గిరిజన నాయకురాలు, గిరిజన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షురాలు భైరిసింగి ధరణి ఎమ్మెల్యే వారి దృష్టికి ఈ సమస్యను తీసుకొని వెళ్లి దీనివల్ల ప్రజలు ప్రతినెల రేషన్ సరుకులు తీసుకునేందుకు వెళ్లే క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా మా ఈ గిరిజన ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి స్థానికంగానే రేషన్ సరుకులు ప్రతినెల అందేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే వారికి చేసిన విజ్ఞప్తి మేరకు స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు ముకుందపురం గ్రామంలో ఉన్న రంగం వీధిలోనే రేషన్ సరుకులను ఇచ్చే ఏర్పాట్లను అధికారులు చేపట్టారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యేకు గిరిజన నాయకురాలు ధరణితోపాటు గిరిజనులు ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజనులకు రేషన్ సరుకులు పంపిణీ చేసే ప్రక్రియలో గిరిజన సంఘ నాయకురాలు భైరిసింగి ధరణితోపాటు జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, మాజీ మండల అధ్యక్షులు భైరిసింగి లక్ష్మీనారాయణ, ముకుందాపురం సర్పంచ్ భాస్కరరావు, టిడిపి నాయకులు మల్లేష్, జొల్లంద అప్పన్న లతో పాటు ముకుందాపురం, సవర ముకుందాపురం, పరశు రాంపురం, రంగవీధి, మూల ముకుందాపురం గ్రామాల ప్రజలున్నారు.

## ఇంటి పన్ను లక్ష్యాలను చేరుకోవాలి



**మందస, ఫిబ్రవరి 27(వార్త):** గ్రామ పంచాయతీల్లో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేసి, పంచాయతీ ఖాతాలో జమ చేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారిణి శైలజ ఆదేశించారు. మందస మండలంలోని మందస గ్రామ పంచాయతీలో శైలజ పర్యటించారు. వంద శాతం ఇంటి పన్నులు వసూలు కార్యక్రమంలో భాగంగా ఆమె మందస గ్రామ పంచాయతీని తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఇంటి పన్నుల వసూలు రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య పనులు నిరంతరం సక్రమంగా జరగాలని, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ నిర్వహించి, సెగ్రిగేషన్ షెడ్‌లో తడి చెత్తను, పొడి చెత్త నుండి వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి బమ్మిడి నవీన్ కుమార్ ను ఆదేశించారు. వంద శాతం ఇంటి పన్నులు వసూలు కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. మీ గ్రామాల అభివృద్ధి కు ఇంటి పన్నులు ద్వారా వచ్చిన ఆదాయం ముఖ్య భూమిక పోషిస్తాయన్నారు.

కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తిరుమల కుమార్, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డోలోత్సవాలకు మత్స్యలేశం బీచ్ రోడ్ సిద్ధం

**-ఎమ్మెల్యే గొండు శంకర్ చొరవతో**

**యుద్ధ ప్రాతిపదికన రోడ్డుకు మరమ్మతులు**



**గార, ఫిబ్రవరి 27(వార్త):** శ్రీకూర్మం మేజర్ పంచాయతీ పరిధిలోని మత్స్యలేశం గ్రామంలో బీచ్ రోడ్డు మరమ్మతుల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తయ్యాయి. రానున్న శ్రీకూర్మనాథుని డోలా యాత్ర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, గౌరవ శాసనసభ్యులు శ్రీ గొండు శంకర్ గారి ప్రత్యేక చొరవతో కేవలం రెండు రోజుల్లోనే ఈ గ్రావెల్ రోడ్డు పనులను పూర్తి చేయడం జరిగింది. మార్చి 3, 4, 5 తేదీలలో శ్రీకూర్మనాథుని డోలోత్సవాలు (డోలా యాత్ర) అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ పవిత్ర దినాల్లో వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు సముద్ర స్నానాలు ఆచరించేందుకు మత్స్యలేశం తీరానికి విచ్చేస్తారు. అయితే, బీచ్‌కు వెళ్లే మార్గం సరిగా లేకపోవడంతో భక్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గొండు శంకర్ తక్షణమే స్పందించారు. భక్తులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో, స్వయంగా చొరవ తీసుకొని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు కేవలం రెండు రోజుల్లోనే అక్కడ నూతనంగా గ్రావెల్ రోడ్డును నిర్మించి, రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దారు. పండుగ రద్దీకి ముందే రోడ్డు సమస్యను పరిష్కరించడం పట్ల శ్రీకూర్మం మరియు మత్స్యలేశం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో స్పందించి, తమ కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే శ్రీ గొండు శంకర్ గారికి స్థానికులు, భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈనారీల ద్వారా కుటుంబ ఆదాయ సర్వే



**మందస, ఫిబ్రవరి 27(వార్త):** మహిళా స్వయం శక్తి సంఘ సభ్యులందరి కుటుంబ ఆదాయాన్ని ఈ నారీ సిఆర్పిల ద్వారా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వెలుగు గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మందస మండలం పరిధిలో గల సిద్దిగాం గ్రామ సంఘంలో సర్వే నిర్వహిస్తున్న ఈనారీ సిఆర్పిల తో మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర పేదరిక నిర్మూలనా సంస్థ సేర్ఫ్ ద్వారా మహిళా సంఘాల కుటుంబ సభ్యుల ఆదాయ స్థాయి, వారి కుటుంబానికి వాస్తవం గా కావలసిన జీవనోపాదులను గుర్తించి అవసరమైన రుణ పరపతి సౌకర్యాన్ని కల్పించడానికి పల్లె పల్లెలో పారదర్శక కుటుంబ ఆదాయ సర్వే చేపడుతున్నట్లు వివరించారు. యాప్ వినియోగంలో లోటుపాట్లును అడిగి తెలుసుకొని వారి కుటుంబ ఆదాయాన్ని ఖచ్చితంగా తెలుసుకొని ఒక బుక్ లో నమోదు చేసుకొని మరీ వాస్తవం గా నమోదు చేయించాలని సిబ్బంది అందరికీ సూచనలు చేశారు. మహిళా స్వయం సహాయక సంఘం కుటుంబ సభ్యులలో వాస్తవంగా యాక్టివిటీ ఉండి సంపాదిస్తున్న అందరి ఆదాయం కూడా ఖచ్చితంగా పారదర్శకంగా నమోదు చేసుకోవాలని, భవిష్యత్ లో వారికి అవసరమైన పరపతి ఋణ సౌకర్యాలు అవసరాన్ని బట్టి అవకాశాలను వివరించారు. ఈ విధమైన సర్వే మన జిల్లా తో పాటు రాష్ట్రం మొత్తం అన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు కుటుంబాలలో కూడా శిక్షణ పొందిన ఈ నారీ సిఆర్పిల ద్వారా పక్కా పారదర్శకం గా ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు బి.రోజా, వెలుగు వి.ఓ.ఏ. లక్ష్మితో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ బాలకృష్ణ, ఈనారీ సిఆర్పిలు ప్రీతి, దివ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీవోగా కోటేశ్వరరావు



**సంతకవిటి, ఫిబ్రవరి 27(వార్త):** సంతకవిటి మండల ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీఓగా కూనిబిల్లి కోటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఇప్పటివరకు డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేసిన శ్రావణ్‌కుమార్‌ను ఇటీవల నెలిమర్ల శాసనమండలి సభ్యులకు వ్యక్తిగత సహాయకునిగా నియమించడంతో నిమ్మల మానకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈయన కూడా సెలవులపై వెళ్లడంతో పరిపాలన సౌలభ్యం దృష్ట్యా మామిడపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కూనిబిల్లి కోటేశ్వరరావుకు సంతకవిటి ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవోగా నియమిస్తూ గురువారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఇచ్చిన విధి విధానాలను బాధ్యతతో క్రమ శిక్షణ గా విధులు నిర్వహిస్తానన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. కోటేశ్వరరావుకు ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు అభినందనలు తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

**- 462 మంది విద్యార్థులకు ఉచిత పంపిణీ**



**జలుమూరు, ఫిబ్రవరి 27(వార్త):** జలుమూరు ఆదర్శ మోడల్ స్కూల్ హెచ్‌ఎం ఐ. మాధవరావు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ఉచితంగా అందజేశారు. శుక్రవారం అచ్యుతాపురం జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) బమ్మిడి మాధవరావు మాట్లాడుతూ, మండలంలో మొత్తం 16 జెడ్పీ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో 462 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. వారందరికీ హెచ్‌ఎం మాధవరావు స్వచ్ఛందంగా పరీక్ష సామాగ్రి అందజేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు.

## అమరావతిలో కళింగ వర్గానికి స్థలం కేటాయించాలి

**-శ్రీశైలంలో సత్రం నిర్మాణంపై కళింగ కార్పొరేషన్ బోర్డు కీలక తీర్మానాలు**

**నరసన్నపేట, ఫిబ్రవరి 27(వార్త):** కళింగ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు సమావేశం ఈ రోజు గొల్లపూడిలో గల బీసీ భవన్‌లో నిర్వహించబడింది. సమావేశం చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, జేఎండీ ఉమాదేవి ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో కళింగ సామాజిక వర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా మల్లికార్జున దేవస్థానం, శ్రీశైలం వద్ద సత్రం నిర్మాణం కోసం భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. అదేవిధంగా అమరావతి రాజధానిలో బీసీలకు ప్రత్యేకంగా సామాజిక భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయిస్తున్న నేపథ్యంలో, కళింగ సామాజిక వర్గానికి కూడా అమరావతిలో స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. కళింగ వర్గం ఆర్థికంగా బలపడేందుకు "ఆదరణ-3" పథకంలో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అట్టాడ రవిబాబ్జీ, బార్ల చిన్నబాబు, లోళ్ళా రాజేష్, తమ్మినేని చంద్రశేఖర్, మామిడి దుర్గారావు, పొన్నాడ వెంకటరమణ, మొజ్జాడ నాగరాజు, లంబాడీ సీతారామాంజనేయులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ప్రయాణికులకు సౌకర్యాలను మెరుగ్గా అందజేయాలి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27(వార్త):** శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉన్న డిపో-1, డిపో-2 లను జోన్-1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయ గీత శుక్రవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ లో ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలను మెరుగ్గా అందజేయాలని డిపో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెండు డిపోల్లో ఉన్న అన్ని సెక్షన్లను తనిఖీ చేసి సిబ్బంది అందరితో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రయాణికులతో కండక్టర్, డ్రైవర్లు సక్యతగా మెలగాలని, ఎటువంటి ఫిర్యాదులకు అవకాశం ఇవ్వకూడదన్నారు. గ్యారేజీ మెకానిక్ సిబ్బందిని ఉద్దేశించి జీరో బ్రేక్ డౌన్ సాధించాలని కండిషన్ లో ఉన్న బస్సులను అందుబాటులో ఉంచాలని, సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ, జోనల్ మేనేజర్ సత్యనారాయణ, చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీనివాస్, డిపో సిబ్బంది, తదితరులు పాల్గొని పాల్గొన్నారు.

# జనసేన బలోపేతానికి కృషి చేయండి

### - సుడా చైర్మన్ కొరికాన రవికుమార్

**మెళియాపుట్టి, ఫిబ్రవరి 27(వార్త):** క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని శ్రీకాకుళం సుడా చైర్మన్, ఉద్యమి కార్యక్రమం పరిశీలకులు కొరికాన రవికుమార్ అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జనసేన ఉద్యమి కార్యక్రమ పరిశీలకూలిగా సూడా చైర్మన్ కొరికాన రవికుమార్ పాతపట్నం నియోజకవర్గ జనసేన ఉద్యమి ఇన్ఛార్జ్ కొరికాన భవానిల నేతృత్వంలో మెలియాపుట్టి మండలంలో ఉన్న ఉద్యమి సాధకులతో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త వారి వారి స్థాయిని బట్టి అత్యధిక సభ్యత్వాల నమోదు చేసే దశగా కృషి చేయాలని సూచన చేశారు. అలాగే పార్టీ సభ్యత్వాల వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

### పార్టీలో చేరికలు..

మండలంలో గల జాడుపల్లి మాజీ సర్పంచ్ ప్రతినిధి, వైఎస్ఆర్సీపి నాయకులు తాళాబత్తుల ప్రసాదరావు, పెద్దపద్మపురం వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకులు రట్టి ఫల్గుణరావు శ్రీకాకుళం జనసేన పార్టీ నాయకులు, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరి సభ్యత్వం తీసుకున్నారు.


ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు దుక్క బాలరాజు, జనసేన పార్టీ నాయకులు, వసుంధర సర్పంచ్ సలాన అప్పలనాయుడు మాస్టారు, పిట్ట హరికృష్ణ, చింతల ప్రశాంత్, సవాలాపురం చంటి, లక్ష్మీపురం కిరణ్ కుమార్, సత్యనారాయణ రాథో, రాజనాల కేశవరావు, నల్లకాంతం చిన్నికృష్ణ, పత్రి మణికంఠ, మాణిక్యం శ్రీను, దొర అజయ్ కుమార్, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.





## సభను అడ్డుకోవడం.. ప్రజాస్వామ్యానికి మంచిది కాదు


- మండలి చైర్మన్‌పై అపారమైన గౌరవం
- తిరుమల లడ్డూ అంశంపై
- కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధం
- ఆరోపణలు కాదు...ఆధారాలతో చర్చకు రండి
- ఎన్ని రోజులైనా ప్రభుత్వం రెడీ
- సభా గౌరవం కాపాడాలి...అడ్డంకులు వద్దు
- వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి అచ్చెన్న ఆగ్రహం



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27(వార్త):** ఏపీ శాసన మండలిలో ఇటీవలి పరిణామాలపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. శాసన మండలి చైర్మన్ పదవిపై కూటమి సభ్యులకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేస్తూనే, సభ నిర్వహణకు అంతరాయం కలిగించే వైసీపీ సభ్యుల చర్యలను ఖండించారు. కల్తీ నెయ్యి మరియు తిరుమల లడ్డూ అంశాలపై చర్చ విషయంలో మండలిలో గందం గోళం నెలకొనడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. బీఏసీ సమావేశం ఏర్పాటు చేయాలని, ఎన్ని రోజులైనా చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. సభలో మేము లేనివి మాట్లాడలేదు, ఉన్న విషయాలనే ప్రస్తావిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇవ్వకపోయినా, బీఏసీలో ఒప్పుకున్న అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. తిరుమల లడ్డూ అంశంపై మార్చి 4, 5, 6, 7 తేదీల్లో ఎన్ని రోజులైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి తెలిపారు. చర్చ జరిగితే నిజాలు బయటపడతాయనే భయంతోనే ప్రతిపక్షం సభకు అంతరాయం కలిగిస్తోందని మంత్రి విమర్శించారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తి చర్చకు ముందుకు రాకపోవడం ప్రతిపక్ష సభ్యుల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. సభను సజావుగా నడవనీయకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ఫలించవని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు.


## మరో హామీ నెరవేర్చిన మంత్రి అచ్చెన్న

### - మత్స్యకార గ్రామాల్లో వెలుగులు



**నిమ్మాడ, ఫిబ్రవరి 27(వార్త):** టెక్కలి నియోజకవర్గంలో సంతబొమ్మాళి మండలంలో మత్స్యకార గ్రామాలలో వెలుగులు నింపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీల మేరకు ఆయా గ్రామాలలో సోలార్ లైట్స్ (సౌర విద్యుత్ ఆధారిత దీపాలు) పంపిణీ చేశారు. ఉమిలాడ, భావన పాడు గ్రామాలలో సోలార్ లైట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర పౌరవిమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో. సాగర మాల ప్రాజెక్టులో భాగంగా..ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా..ఈ కార్యక్రమాన్ని చేపట్టడంలో ఎంతో శుభపరిణామం అని, ఇందుకు కృషి చేసిన కేంద్రమంత్రి , రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలి



**మందస, ఫిబ్రవరి 27(వార్త):** గిరిజన సమస్యలు పరిష్కరించాలని, గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సవర గురునాద్, ఎన్.గణపతి, మట్ట ధర్మారావు డిమాండ్ చేశారు. మందస మండలం తహసీల్దార్ మిస్క శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మాణిక్యపట్నంలో మంచినీటి బోరు నిర్మించాలని, విద్యుత్ స్తంభాలు కొత్తగా వేయాలన్నారు. బుడంబోజంక్షన్ నుండి భావనాపురం వరకు రోడ్డు నిర్మించాలని, తుఫాన్ వల్ల వంగిపోయి కరెంట్ స్తంభాలు మార్చాలన్నారు. సింగుపురం, బావనపురంలో శ్మశాన ఆక్రమణలు తొలగించాలని, మాణిక్యపట్నం, బావనపురం, బాల్యసాయ్ గ్రామాల్లో అంగన్వాడి భవనాలు నిర్మించాలని, ఆంధ్రా-ఒరిస్సా సరిహద్దు గ్రామాల సమస్యలు పరిష్కరించాలన్నారు. కొండలోగాం రెవెన్యూ పరిధిలోని 90 ఎకరాల భూమి సాగులో ఉన్న 120 కుటుంబాలకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై 2025 జూలై నెలలో గిరిజన గ్రామాలలో సమస్యలు సర్వే చేసి, ఆదివాసి గిరిజన సంఘం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికీ ఆ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

## కాలువ ఇలా.. సాగునీరు పారేది ఏల..?

### - గుర్రపు డెక్కతో నీటి ప్రవాహానికి అడ్డంకి... రైతుల ఆందోళన

**నరసన్నపేట, ఫిబ్రవరి 27(వార్త):** నరసన్నపేట బ్రాంచ్ కెనాలు ఆనుకుని ఉన్న కాలువలో గుర్రపు డెక్క విస్తారంగా పెరిగిపోవడంతో సాగునీటి ప్రవాహం నిలిచిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు. ఈ కాలువ ద్వారా పోలాకి మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు అందవలసి ఉన్నప్పటికీ, నీటి ప్రవాహం సరిగా లేకపోవడంతో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క కారణంగా నీరు ముందుకు సాగకుండా నిల్వవుతున్నదని చెప్పారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు తొలగింపు చర్యలు చేపట్టలేదని రైతులు వాపోయారు. తక్షణమే కాలువ శుభ్రపరిచే పనులు చేపట్టి సాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రైతుల జీవనాధారం అయిన సాగునీటిపై అధికారులు వెంటనే దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



# పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక ..శిక్షణ



**జి.సిగడాం, ఫిబ్రవరి 27(వార్త):** గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని మండల ప్రజా పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు మీసాలవెంకటరమణ,ఎంపీడీఓ జి. రామకృష్ణారావు, పేర్కొన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్లులతో ఒకరోజు శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి.రామకృష్ణారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక రూపొందించడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని 2026-27 అర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడానికి అవసరమైన పద్ధతులు, అనుసరించవలసిన విధానాల గురించి వివరించారు. టైడ్ అన్ టైడ్ ద్వారా తాగు నీరు , పారిశుధ్య అబివృద్ధి పనులు నిర్వహించాలన్నారు.

పంచాయతీలకు వచ్చే నిధులను బట్టి ప్రాధాన్యతా క్రమంలో సర్పంచులు, అధికారులు, ప్రజల సమన్వయంతో వ్యవహరించి ప్రణాళికలు సిద్ధం చేసుకొని గ్రామాలాభివృద్ధికి శ్రీకారం చుట్టాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.

ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు తులసీ ప్రసాద్ సాహు, జాడ వెంకట నాయుడు, రాజా రమేష్, వడగ గౌరీ శంకరరావు, హిమబిందు, సుందరమ్మ, జాడ సాయి కిషోర్, పైల శ్రీరాములు,మజ్జి ధనలక్ష్మి, జాన్సీ, చైతన్య కుమారి, లావణ్య, రంజిత్, సురేష్, ఎదూరి హరిబాబు, సర్పంచ్లు తదితర కార్యదర్శులు పాల్గొన్నారు.

# నరసన్న చెరువు ఆక్రమణపై ఆందోళన

### -హాస్పిటల్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి

**నరసన్నపేట, ఫిబ్రవరి 27(వార్త):** నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట ఉన్న నరసన్న చెరువు ఆక్రమణకు గురైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు స్థలంలో ప్రభుత్వ హాస్పిటల్ పేరుతో పెద్ద ఎత్తున భవన నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని, అయితే ఈ విషయంలో సంబంధిత శాఖలు కనీస చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. కొందరు అధికారులు అక్రమ నిర్మాణాలకు మద్దతు ఇస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేయడం అవసరమే అయినప్పటికీ, చెరువులు వంటి ప్రజా వనరులను రక్షించడం కూడా అంతే ముఖ్యమని వారు పేర్కొన్నారు. చెరువు ఆక్రమణ వల్ల భవిష్యత్తులో వర్షాకాలంలో నీటి నిల్వ, వరద సమస్యలు తలెత్తే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు వెలికితీసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం ప్రభుత్వ యంత్రాంగం యొక్క ప్రాథమిక బాధ్యత అని గుర్తుచేశారు.



# సోము వీర్రాజుపై దాడి హేయం


### - ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ
### - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27(వార్త):** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్, సీనియర్ ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై వైసీపీ సభ్యులు భౌతిక దాడి హేయమైన చర్య అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం అన్నారు. నగరంలోని ఆదివారం పేట సమీపంలో ఉన్న బిజెపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పైడి వేణుగోపాలం మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ తిరుపతి లడ్డులో కల్తీకి పాల్పడి ఘటనపై చర్చిస్తున్న సమయంలో ఇటువంటి దాడులు చేయడం వైసిపి నాయకులకు తగదని హెచ్చరించారు. వైసీపీ నాయకుల దాడి ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర మచ్చగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 151 సీట్లు సాధించిన వైసీపీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పిన ఇంకా వారిలో మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. బిజెపి నాయకులు, ఏబీబీ ఎస్ జాతీయ కన్వీనర్ పోకతోట సింహాచలం మాట్లాడుతూ సాసలిమండలి అంటేనే పెద్దల సభ అని, సభలో సీనియర్ సభ్యుడైన సోము వీర్రాజుపై ఇలాంటి అసభ్యకర భౌతిక దాడికి పాల్పడడం దిగజారుడుతనమే అవుతుందని చెప్పారు. ప్రశ్నించే గొంతును అడ్డుకోవడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలను ఎన్నటికీ ఊరుకోదు" అని హెచ్చరించారు. హోంమంత్రి అనిత, మహిళా మంత్రులు ఉన్నప్పటికీ వైసీపీ సభ్యులు గౌరవం లేకుండా ప్రవర్తించారని, సభా సభ్యతా సంస్కారాలను పూర్తిగా ఉల్లంఘించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సేవ్వాన ఉమామహేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు బైరి అప్పారావు, జిల్లా కార్యదర్శి బైపల్లి రాజేశ్వరి, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ సింగుపురపు వెంకటరమణ, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు దన్నాన మదన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బడే తాతారావు, జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కణితి విష్ణుమూర్తి, శ్రీకాకుళం రూరల్ మండలం అధ్యక్షులు గొల్లంగి అసిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## తామరపల్లి సర్వీస్ రోడ్డులో .. వెలగని వీధి దీపాలు

### -నెలరోజులుగా చీకట్లోనే ప్రయాణం
### - ప్రమాదాల భయం



**నరసన్నపేట, ఫిబ్రవరి 27(వార్త):** నరసన్నపేట మండలం తామరపల్లి వద్ద జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న సర్వీస్ రహదారిలో గత నెల రోజులుగా విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళల్లో చీకట్లో ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సర్వీస్ రహదారి గుండా టెక్కలి వైపు వెళ్లే జాతీయ రహదారిపైకి వెళ్లే మలుపు ఉండటంతో, అక్కడ తగినంత వెలుతురు లేకపోవడం ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. రాత్రి సమయంలో ఎదురెదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రమాద భయం నెలకొంది. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరుగకముందే వెంటనే స్పందించి విద్యుత్ దీపాలను మరమ్మతు చేసి సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

## సూర్యనారాయణస్వామి ఆలయానికి రూ.5వేల విరాళం

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27(వార్త):** సంతబొమ్మాళిలో నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ ఆలయ నిర్మాణానికి మరువాడ సర్పంచ్ ధనలక్ష్మి దాసరాజు శుక్రవారం రూ.5000లు విరాళంగా అందించారు. మరువాడ గ్రామ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు దంపతులు, చిన్నారులు సంధ్య, మోక్షశ్రీ ఈ విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ధనలక్ష్మి, దాసరాజును సన్మానించి అభినందించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# తామరపల్లిలో 28న జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు

**- సుడా చైర్మన్ కొరికాన, జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**నరసన్నపేట, ఫిబ్రవరి 27(వార్త):** తామరపల్లి గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం రేపు (ఫిబ్రవరి 28) ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమాన్ని పార్లమెంటరీ సమన్వయకర్త మరియు సుడా చైర్మన్ కొరికానా రవికుమార్, నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ప్రారంభించనున్నారు. క్రియాశీల సభ్యత్వ సాధకులతో కలిసి ఉద్యమి నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సాధకులు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తప్పక హాజరుకావాలని జనసేన కేంద్ర కార్యాలయం, నరసన్నపేట నియోజకవర్గం విజ్ఞప్తి చేసింది.



# గోపాలసాగరానికి మహర్దశ

**-రూ.50లక్షల వాటర్ షెడ్ నిధులతో అభివృద్ధి**
**-ఆక్రమణల తొలగింపునకు చర్యలు**
**-రాజుల హయాంలోనే సాగరం నిర్మాణం**
**-పార్కుగా తీర్చిదిద్దుతామన్న అధికారులు**
**-శిరీషా, వీసీలకు కృజజ్ఞతలు తెలిపిన నాయకులు, రైతులు**



**మందస, ఫిబ్రవరి 27(వార్త):** మంజూష సంస్థానాన్ని పరిపాలించే రాజా శ్రీనివాసరాజమణిదేశ్ హయాంలో నిర్మించిన గోపాలసాగరానికి మహర్ధశ పట్టనుంది. నిర్లక్ష్యానికి గురైన ఈ సాగరం తెలుగుదేశం పార్టీ హయాంలో అభివృద్ధికి సన్నహాలు జరుగుతుండగా.. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ హాయంలోనే రూ.32లక్షలతో అభివృద్ధి చెందింది. మందస ప్రాంతానికి తలమానికంగా పేరున్న గోపాలసాగరాన్ని అభివృద్ధితో పాటు పార్కుగా కూడా తీర్చిదిద్దనున్నారు. వివరాలిలా ఉన్నాయి. మందస పట్టణంలోని గోపాలసాగరం మందస పరిసరాల ప్రాంతాల్లోని వందలాది ఎకరాలకు సాగునీరు అందిస్తోంది.



కాలక్రమేణా సాగరంలోని కొంతభాగం ఆక్రమణలకు గురైంది. వర్షాలకు బాగా పడితే.. సాగరం కింది ప్రాంతంలోని రైతులు రెండు పంటలు కూడా పండిస్తారు. గతంలో దీనిని మినీరిజర్వాయర్ గా మార్చడానికి ప్రయత్నాలు జరిగాయి. సరైన సాగునీటి వనరులు లేకపోవడంతో ఈ ప్రయత్నాలు నీరుగారిపోయాయి. కాగా, 2014-15వ సంవత్సరంలో అప్పటి ఎంఎల్ఏ గౌతు శ్యామసుందరశివాజీ రూ.32లక్షలు మంజూరు చేయించి, సాగరంలో మెట్లు, బండ్ స్ట్రెంగనింగ్, డీప్నింగ్, స్లూయిస్ అభివృద్ధి చేయించారు. మళ్లీ 2026వ సంవత్సరంలో రూ.50లక్షల వాటర్ షెడ్ నిధులతో గోపాలసాగరం అభివృద్ధి పనులు జరుగనున్నాయి.

## చేపట్టనున్న అభివృద్ధి పనులు ఇవే...

మందస పట్టణంలోని వాసుదేవ ఆలయం పక్కనే ఉన్న గోపాలసాగరాన్ని రూ.50లక్షలతో అభివృద్ధి చేయనున్నారు. బండ్ వైడెనింగ్, స్ట్రెంగ్లినింగ్, వాకింగ్ ట్రాక్, రివిట్మెంట్, స్లూయిస్ పునరుద్ధరణ, స్వాగతద్వారం, ఫ్లాగ్ హోస్టింగ్ పోల్, పెడస్టల్, సోలార్ లైట్లు, ఆర్ఆర్సీ, ఎక్విప్మెంట్ ఫర్ ఓపెన్ జిమ్, గోపాలసాగరం బోర్డు తదితర పనులు చేయనున్నారు.


## పరిశీలించిన అధికారులు ..


గోపాలసాగరాన్ని డ్వామా అధికారులు పరిశీలించారు. ఏపీడీ శ్రీనివాసరెడ్డి, ఉపాధి హామీ పథకం ఏపీఓ బీవీ హరికృష్ణ, ఈపీ చింతా సురేష్ వర్మ, టీసీ జన్ని కృష్ణారావు, ఫీల్డ్ అసిస్టెంట్ బూరగాపు శంకరరావు, గోపాలసాగరం ఆయకట్టు నీటి సంఘం ఛైర్మన్ తిరుపతిసాహు, వైస్ ఛైర్మన్ పోలాకి భాస్కరరావు, మందస మాజీ సర్పంచ్ దుంకురు తిరుపతి, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి రాజాన మహేశ్(చంద్రమౌళి), పార్టీ నాయకులు రట్టి లింగరాజు, బద్రి అప్పన్న తదితరులు గోపాలసాగరాన్ని పరిశీలించి, పనులు చేసే ప్రాంతాలను గుర్తించారు.

## సహకరించిన ఎంఎల్ఏ శిరీషా, వెంకన్నచౌదరిలకు కృతజ్ఞతలు

మందస ప్రాంతం ప్రజలకు చిరకాలవాంఛగా మిగిలిన గోపాలసాగరం అభివృద్ధికి రూ.50లక్షలు నిధులు మంజూరు కావడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు, స్థానికులు అన్నారు. సాగరం అభివృద్ధికి ఎంఎల్ఏ గౌతు శిరీషా, తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వెంకన్నచౌదరి, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ ఎంతో కృషి చేశారన్నారు. మందసపై ప్రత్యేక అభిమానంతోనే సాగరాన్ని అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయించారన్నారు. అన్ని విధాలా సహకరించిన ఎంఎల్ఏ గౌతు శిరీషా, తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వెంకన్నచౌదరి, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ కృతజ్ఞతలు తెలిపారు.

### టీడీపీ హయాంలోనే గోపాలసాగరం అభివృద్ధి ..





తెలుగుదేశం పార్టీ హయాంలోనే గోపాలసాగరం అభివృద్ధి చెందుతోందని మాజీ సర్పంచ్ డుంకురు తిరుపతి, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి రాజాన మహేశ్(చంద్రమౌళి) అన్నారు. మందస పట్టణంలో వారు వేర్వేరుగా 'జాతీయవార్త' ప్రతినిధితో మాట్లాడుతూ రాజుల హయాంలో నిర్మించిన ఈ సాగరానికి నేడు గుర్తింపు వచ్చిందన్నారు. గతంలో మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ హయాంలో 32 లక్షల రూపాయలతో గోపాలసాగరం అభివృద్ధి పనులు జరుగగా, నేడు రూ.50లక్షలతో గోపాలసాగరం సర్వాంగసుందరంగా మారుతోందన్నారు.



# రైతులకు నీరు అందేలా చర్యలు

**- ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి**

**- రీ-సర్వేలో అవకతవకలు ఉంటే కఠిన చర్యలు**

**- రైతులకు అందుబాటులో రెవెన్యూ సిబ్బంది ఉండాలి**

**ఎల్ఎన్ పేట, ఫిబ్రవరి 27(వార్త):** జంబాడ, వలసపాడు సమీపంలోని కడగండి రిజర్వాయర్ ను టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి శుక్రవారం పరిశీలించారు. కడగండి రిజర్వాయర్ నుంచి రైతులకు సాగునీరు అందడంలేదని ఇటీవల పలువురు రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి మండల స్థాయి ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులతో కలిసి ప్రాజెక్టును తనిఖీ చేశారు. సాగు నీటి సరఫరాకు ఆటంకం ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించి రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం యంబరాం గ్రామ పరిధిలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న భూముల రీ-సర్వేపై సంబంధిత రెవెన్యూ అధికారులు,రైతులతో మాట్లాడారు. అలాగే మోదుగువలస గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మాణంనకు సంబంధించిన స్థలం వివాదంలో ఉండగా గ్రామస్థులు ఇటీవల ఆర్డీవోకు పిర్యాదు చేయగా ఆర్డీవో కృష్ణమూర్తి పరిశీలించారు. అనంతరం మోదుగువలస అంగన్ వాడీ కేంద్రంను పరిశీలించి చిన్నారులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి రెవెన్యూ, హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ప్రస్థుతం గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ సర్వేలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేలా భూ సర్వే చేపట్టాలన్నారు. రైతులకు అందజేసిన పాసుపుస్తకాలలో ఎటువంటి తప్పులు తడకలు లేకుండా ఉండాలని రెవెన్యూ సిబ్బందిని సూచించారు. పెద్దకోట పరిధి సర్వేనెం. 8/3 లో నేరడి చెరువు ను కొంత మంది ఆక్రమించుకున్నారని దీనిపై పెద్దకోట గ్రామానికి చెందిన కాగాన మన్మధరావు, నితీష్, నగేష్, వెంకటేష్ పలువురు రైతులు ఆర్డీవోకు పిర్యాదు చేశారు. అలాగే మండలంలోని గొట్టిపల్లి, దొంకలబడవంజ, కొమ్ముపలస, యంబరాం తదితర గ్రామాల నుంచి రైతులు వచ్చి ఆర్డీవోకు వినతులు అందించారు. వచ్చిన వినతులపై పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపతహశీల్దార్ నీలిమ, ఆర్ ఐ శ్రీనువాసరావు, సీనియర్ అసిస్టెంట్ ఎస్. గవరయ్య మండల స్థాయి అధికారులు, తధితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ వర్సిటీ, జీసీసీపై సమీక్ష

**పీయూసీచైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన రికారుడల పరిశీలన**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27(వార్త):** వెలగపూడి సచివాలయంలోని కమిటీ హాల్ నెం.1లో పియుసి కమిటీ సమీక్ష సమావేశం శుక్రవారం జరిగింది. కమిటీ చైర్మన్ కూన రవికుమార్, సభ్యుల సమక్షంలో గత ఐదేళ్ల వార్షిక నివేదికలు, ఆర్థిక లావాదేవీలు, పరిపాలనా నిర్ణయాలు, సంస్థల సాధారణ కార్యకలాపాలపై విశ్లేషణాత్మక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యంగా ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ పనితీరును కమిటీ సమగ్రంగా పరిశీలించింది. విద్యా రంగ అభివృద్ధి, గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలు, ఆర్థిక నిర్వహణ, ప్రభుత్వ నిధుల వినియోగం వంటి అంశాలపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు.

సమావేశానికి సంబంధిత శాఖలైన ఉన్నత విద్యా శాఖ, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శులు, ఉన్న తాధికారులు అవసరమైన రికార్డులు, వివరాలతో హాజరు హాజర య్యారు. ఆడిట్ విభాగానికి చెందిన అధికారులు కూడా సమావేశంలో పాల్గొని నివేదికలపై వివరణ ఇచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల పారదర్శ కత, సమర్థవంతమైన నిర్వహణ, ప్రజా నిధుల వినియోగంపై బాధ్యతా యుత ధోరణి పాటించే దిశగా కమిటీ సమీక్షలు కీలకంగా నిలుస్తాయని కమిటీ పేర్కొంది ఈ సమావేశంలో తీసుకునే సూచనలు, సిఫార్సులు సంబంధిత శాఖల భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శకంగా ఉంటాయని కమిటీ తెలిపింది.



రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఏర్పడిన పబ్లిక్ అండర్టేకింగ్స్ కమిటీ నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును పర్యవేక్షిస్తుందని చైర్మన్ కూన రవి కుమార్ తెలిపారు.

# ఉపాధి హామీ స్థానంలో 'విబిజి.. రామ్జి'



**-నేటి నుంచి అవగాహన సదస్సులు**

**-డ్వామా పి.డి. లవరాజు**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27(వార్త):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన 'వికసిత భారత్ రోజ్గ, ఆజీవికా మిషన్ - గ్రామీణ' చట్టం-2025పై జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కల్పించనున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ బి. లవరాజు ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం.. నేటి నుంచి ఆరు వారాల పాటు 'జన్-సంవాద్' పేరుతో క్షేత్రస్థాయిలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నూతన చట్టం ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఏటా 125 రోజుల పనికి చట్టబద్ధమైన హామీ లభిస్తుందని పి.డి వివరించారు. సకాలంలో పనులు కల్పించడం, పారదర్శకమైన చెల్లింపులు, ఆలస్యమైతే నిరుద్యోగ భృతి వంటి అంశాలపై కూలీలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు.

**వారాల వారీగా కార్యాచరణ:**

-మొదటి వారం: మీడియా సమావేశాల ద్వారా అపోహల తొలగింపు, కొత్త చట్టం విశిష్టతపై పాంప్లేట్ల పంపిణీ.

- రెండో వారం: గ్రామాల్లో 'హక్కుల రక్షణ ప్రతిజ్ఞ' కార్యక్రమాలు.
- మూడో వారం: గ్రామసభల్లో రచ్చబండ కార్యక్రమాలు, గోడ పత్రికల ద్వారా ప్రచారం.
- నాలుగో వారం: పాఠశాల విద్యార్థులకు పోటీలు, గాంధీజీ సూక్తులతో అవగాహన ర్యాలీలు.
- ఐదో వారం: పంచాయతీరాజ్ ప్రతినిధులతో సదస్సులు.
- ఆరో వారం: కనీసం 100 రోజుల పని పూర్తి చేసిన శ్రామికులకు సన్మానం.

ఈ కార్యక్రమాలన్నింటినీ మార్చి 28వ తేదీ లోపు పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించినట్లు పి.డి లవరాజు తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్రామీణ కుటుంబం ఈ నూతన చట్టంపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546